నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 30 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 30, 2023
MEDAK
పేజీలు : 8
PAGES

దళారుల వద్ద దరఖాస్తు ఫారాలు
ఒక్కో ఫారం రూ.50 నుంచి రూ.100కు విక్రయం
సందేహాలు నివృత్తి చేయాల్సిన అధికారులు చీదరింపులు

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన'** అభాసుపాలవుతున్నది. ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా అభయహస్తం దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లిన ప్రజలకు రెండోరోజూ శుక్రవారం తిప్పలు తప్పలేదు. దరఖాస్తు ఫారం నింపడంలో అనేక సందేహాలు ఉన్నప్పటికీ, వాటిని నివృత్తి చేయడంలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. దళారుల చేతిలోకి దరఖాస్తు ఫారాలు వెళ్తున్నాయి. దీంతో ఒక్కో ఫారాన్ని రూ.50 నుంచి రూ.100కు అమ్ముకుంటున్నారు. రైతు భరోసాకు స్పష్టత కరువైంది. తమకు భూమి ఉన్న చోటే ఫారమ్ నింపి ఇవ్వాలా..? ఎక్కడ భూములు ఉన్నాయో అక్కడికి వెళ్లి ఇవ్వాలా అనే విషయంలో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం ఆయా సెంటర్ల వద్ద ప్రజలు తిండీతిప్పలు మాని పడిగాపులు కాస్తున్నారు. ఇదంతా కాలయాపన కోసమే చేస్తున్నారని చర్చించుకుంటున్నారు.

- సిద్దిపేట, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మత్తు పదార్థాలపై
## ప్రత్యేక నిఘా

- సిద్దిపేట జిల్లాలో 5,931 కేసులు నమోదు
- గంజాయి రహిత జిల్లాగా మార్చుతాం
- 2023లో ఏడుశాతం పెరిగిన నేరాలు
- అడిషనల్ డీసీపీ (అడ్మిన్) అందె శ్రీనివాసరావు
- సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో వార్షిక నివేదిక విడుదల

6

మధ్యపేజీల్లో..

ఆధార్ అప్‌డేట్ కోసం సెంటర్ల వద్ద పడిగాపులు
ఆరు గ్యారెంటీలేమో కానీ రోడ్డున పడ్డ జనం
పోసానిపల్లి గ్రామ కౌంటర్‌లోనే కరెంట్ బిల్లులు వసూలు
మెదక్ జిల్లాలో గుండెపోటుతో కుప్పకూలిన వృద్ధుడు



సంగారెడ్డి పట్టణంలోని 17వ వార్డు అస్లత్‌గడ్డలో దరఖాస్తు ఫారాల కోసం సిబ్బందిని నిలదీస్తున్న ప్రజలు



మెదక్‌లో ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చి కేంద్రం వద్దే భోజనం చేస్తున్న మహిళ, చిన్నారి



సిద్దిపేట పట్టణంలోని 4వవార్డు వివంచ కళానిలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

# అవే తిప్పలు

రెండోరోజూ 'ప్రజాపాలన' అభాసుపాలు

మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డామని ఆవేదన
నెలకు రూ.15వేల జీవనభృతి ఇవ్వాలని డిమాండ్
అర్హులకు ఆర్టీసీలో డ్రైవర్, హెల్పర్లుగా ఉద్యోగాలివ్వాలని విజ్ఞప్తి
ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించాలి

6

# మా పొట్ట కొట్టారు

గజ్వేల్‌లో ఆటోడ్రైవర్ల ఆందోళన.. భారీ ర్యాలీ, నిరసన




గజ్వేల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న ఆటోవాలాలు

**మహాలక్ష్మి పథకంతో తమ బతుకులు ఆగమయ్యాయని** ఆటోడ్రైవర్లు ఆందోళన బాటపట్టారు. తమకు నెలకు రూ.15వేల చొప్పున జీవనభృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గంలోని ఆటోవాలాలు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం అమలు చేసినప్పటి నుంచి మహిళలతో పాటు పురుషులు కూడా ఆటోలు ఎక్కడం లేదన్నారు. దీంతో తమ ఉపాధి దెబ్బతిన్నదన్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

- గజ్వేల్ అర్బన్, డిసెంబర్ 29

శుక్రవారం జహీరాబాద్ ప్రాంతాన్ని మంచుదుప్పటి కమ్మేసింది. అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో చలి విపరీతంగా పెరిగింది. ఉదయం 9గంటలు దాటినా పొగమంచు వీడకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హెడ్‌లైట్లు వేసుకొని వాహనాలు నడిపారు. చలిగాలులు వీస్తుండడంతో ప్రజలు ఇండ్లు నుంచి బయటకు రావడానికి బయపడుతున్నారు.

-జహీరాబాద్, డిసెంబర్ 29



జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డును పొగమంచు కమ్మేయడంతో లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనాలు



# మంచుదుప్పటి